2024(1)THCR

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్.**

గౌరవ న్యాయమూర్తి కె. సురేందర్

క్రిమినల్ రివిజన్ కేసు నం.180/2020

తీర్పు తేదీ 25.01.2024

కట్కూరి రవీందర్
వర్సెస్
తెలంగాణ రాష్ట్రం

**పిటిషనర్ తరఫు న్యాయవాది** : శ్రీ సి.షాన్ రెడ్డి
**ప్రతివాది న్యాయవాది** : శ్రీ S. సుదర్శన్

**ఉత్తర్వు:**

1. మొదటి తరగతి జ్యుడిషయల్ మెజిస్ట్రేట్, బెల్లంపల్లి వారు CC.No. 907/2014, తేదీ 15.02.2019 న నిందితుడు నెం.2 కు రెండు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా, మూడవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, ఆసిఫాబాద్ వారు Crl.A.No.37/2019, తేదీ 10.02.2020 న పాక్షికంగా అనుమతిస్తూ శిక్షా కాలాన్ని ఒక సంవత్సరానికి తగ్గిస్తూ, జరిమానా చెల్లించని పక్షం లో ఆరు నెలల శిక్ష కాలాన్ని మూడు నెలలకు తగ్గిస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నిందితుడు నెం.2 ప్రస్తుత క్రిమినల్ రివిజన్ పిటిషన్ ను దాఖాలు చేశారు.

2. రివిజన్ పిటిషనర్ తరఫు న్యాయవాది మరియు 1వ ప్రతివాది-రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు విన్నాము.

3. పిటిషనర్/నిందితుడు నెం.2. మరియు నిందితుడు నెం.1 తో కలిసి MPDO సంతకాన్ని ఫోర్జరీ చేసి రూ.47,372 మరియు 3,26,000/-లను బదిలీ చేయడంలో అతను A1తో కలసి కుట్రలో పాల్గొన్నాడని విచారణ జరిగినది. పై మొత్తాలను A1 ఖాతాలో జమ చేశారు. అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా NREGS కార్యాలయంలో పనిచేసే PW1 ఫిర్యాదు చేశారు. ప్రత్యేకంగా , ఈ పిటిషనర్‌పై ప్రాసిక్యూషన్ కేసు అతను కంప్యూటర్ ఆపరేటర్ హోదాలో MPDO's బెల్లంపల్లిలోని కార్యాలయంలో పని చేస్తున్నాడని, చెక్కులు దొంగతనానికి గురయ్యాయి మరియు పైన పేర్కొన్న విధంగా దుర్వినియోగం చేయబడ్డాయి అని ప్రాసిక్యూషన్ లో తెలుపబడింది.

4. విచారణ సమయంలో, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్-PW14,A1 మరియు A2చేతి రాతలతో ఉన్న నోట్ పుస్తకాలను సేకరించారు. Ex. P18 అనేది రివిజన్ పిటిషనర్/ A2 యొక్క నోట్ బుక్, Ex. P16-పంచనామా కింద స్వాధీనం చేసుకున్నారు , A2 యొక్క ఒప్పుదలను Ex. P11గా గుర్తించబడింది.

5. ప్రాసిక్యూషన్ ప్రకారం Ex.P17 అనేది A1 నోట్ బుక్ మరియు Ex.P.18 అనేది A2 యొక్క నోట్ బుక్. వాటిలోని సంతకాల చేతి వ్రాతలు పోల్చి గుర్తింపు అభిప్రాయం కొరకు దొంగతనం చేయబడి తప్పుగా ఉపయోగించబడిన చెక్కులను FSL కు పంపారు.

6. Ex.P19 FSL నివేదికను అందుకుని చెక్కులపై సంతకాల గురించి అభిప్రాయాన్ని తెలియజేయడంతో PW14 ఇన్వెస్టిగేటింగ్ అధికారి ఛార్జ్ షీట్ దాఖలు చేసారు.

.7. మేజిస్ట్రేట్, PW1 నుండి PW14 వరకు సాక్షులను విచారించి మరియు వాటి సంబంధిత పత్రాలను Exs.P1 నుండి P20 వరకు గుర్తించి రివిజన్ పిటిషనర్/ A2 కూడా నిందితుడు నెం.1తో పాటు పాల్పడినందుకు ,సెక్షన్ 120-B తో కలిపి చదివిన సెక్షన్ 468 , 471, 420 యొక్క ఇండియన్ పీనల్ కోడ్ లో శిక్షార్హమైన చర్యలకు దోషిగా నిర్ధారించారు.

8. మేజిస్ట్రేట్ నమోదు చేసిన నేరం ఋజువు కావడం తో భాదితుడైన పిటిషనర్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. తేదీ 10.2.20020 నాటి తీర్పు ద్వారా సెషన్స్ జడ్జి మేజిస్ట్రేట్ తీర్పు యొక్క అంశాలతో ఏకీభవించారు మరియు అప్పీల్‌ను తోసిపుచ్చారు . అయితే A2పై విధించిన జైలు శిక్షను ఏడాదికి తగ్గించారు.

9. పిటిషనర్ చెక్కులను కలిగి ఉన్నట్లు లేదా చెక్కుల చోరీకి పాల్పడినందుకు A1 తో ఏవిధంగానైనా కుట్ర పన్నినట్లు ఎటువంటి ఆధారాలు లేవని పిటిషనర్ తరపు హాజరైన న్యాయవాది వాదించారు. ఇంకా, నగదు మొత్తాన్ని A1 ఖాతాలో జమ చేయబడ్డాయ ని మరియు A1 యొక్క ఆరోపించిన చర్యల నుండి పిటిషనర్/A2 ఏ విధంగా ప్రయోజనం పొందారు అని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు లేవు.

10. మరోవైపు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పినది ఏమిటంటే దిగువన ఉన్న రెండు న్యాయస్థానాల ఒకేరకం నిర్ధారణలు తార్కికంగా ఉన్నాయి మరియు ఎటువంటి జోక్యానికి అవకాశం లేదు.

11. PW1 యొక్క సాక్ష్యం ప్రకారం, చెక్కులను నింపినది A2. PW1 యొక్క సాక్ష్యాలను పరిశీలించిన తరువాత, ఫిర్యాదుదారు అయిన PW1 చెప్పిన ప్రకారం , ఈ పిటిషనర్ మరియు A1 రెండు చెక్కులను దొంగిలించి మరియు నగదు మొత్తాన్ని దుర్వినియోగం చేయడానికి బాధ్యులు. కానీ పిటిషనర్ ప్రమేయం గురించి ఆయన చీఫ్ ఎగ్జామినేషన్‌లో పేర్కొనలేదు. అయితే , ఈ పిటిషనర్ /A2, ఆ విషయాన్ని దుర్వినియోగపరచడానికి బాధ్యుడు అని అనుమానిస్తూ , ఈ పిటిషనర్ పేరు ఫిర్యాదులో వ్రాయబడింది. వివాదాస్పద చెక్కులను ఎవరు నింపారో తనకు తెలియదని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇంకా, ,

నిందితుడు నెం.1 యొక్కలేదా ఈ పిటిషనర్ చేతి వ్రాత మరియు సంతకంతో గుర్తించడం అతనికి తెలిసిన విషయం కాదు.

12. PW1 యొక్క సాక్ష్యాన్ని మినహాయిస్తూ, నిందితుడు నెం.1తో కుట్రపన్నినందుకు ఈ పిటిషనర్‌పై అతనికి అనుమానం ఉంది అని FSL నివేదిక-Ex.P19 మినహా,ఈ పిటిషనర్కు ఏ విధంగాప్రమేయం ఉందని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు లేవని దర్యాప్తు అధికారిచే గుర్తించబడింది.

13. రికార్డులో ఉన్న సాక్ష్యం నుండి చూసినట్లుగా పంచనామా- Ex-P13 కింద స్వాధీనం చేసుకున్నEx.P18-నోట్ బుక్ నిందితుడు నెం.2చేతి రాతతో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సాక్షి పంచనామాకు/Ex-P13 కు వ్యతిరేకంగా మారారు. A1యొక్కEX.P17మరియుA2యొక్క Ex.P18 రెండు నోట్ పుస్తకాలు చేతి రాత నిపుణుడికి పంపబడ్డాయి. శ్రీ కె. వాణీ ప్రసాద్, సైంటిఫిక్ ఆఫీసర్ ఇచ్చిన నివేదిక / అభిప్రాయంతో APFSL జాయింట్ డైరెక్టర్ అమోదించారు మరియు నివేదిక ను సమర్పించారు. నోట్ పుస్తకాలు, వివాదాస్పద చెక్కుల్లో రాతలకు సంబంధించి కారణాలను తెలిపారు. అయితే, ట్రయల్ కోర్టు లో చేతి రాత నిపుణుడిని విచారించలేదు. చెక్కులోని వివాదాస్పద రాతలు మరియు సంతకాలతో పోల్చడానికి చేతి రాతలనుఏ నోటు పుస్తకం నుండి తీసుకున్నారో తెలియదు. 'S' సిరీస్ మరియు 'Q' సిరీస్‌లు గుర్తించబడ్డాయి. 'Q' సిరీస్‌లో గుర్తించి ప్రశ్నించబడిన వ్రాతలు మరియు సంతకాలు'S' సిరీస్ లో గుర్తించబడ్డ నమూనాలుమరియు ఏవో తెలియదు. కేవలం , ఒక వ్యక్తి ఫోర్జరీకి పాల్పడ్డాడని నిర్ధారించడానికి FSL నివేదికను గుర్తించడం సరైన ఆధారం కాదు.కేవలం ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ ద్వారా నోట్ పుస్తకాలు మరియు FSL నివేదికను గుర్తించడం ద్వారా ప్రాసిక్యూషన్ ఘోర తప్పిదానికి పాల్పడింది. ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ అంటే సాక్ష్యాలను సేకరించి కోర్టు ముందు ఉంచే వ్యక్తి. అతను నోట్ బుక్‌లోని విషయాలను లేదా చేతి రాత నిపుణుడు ఇచ్చిన అభిప్రాయాన్ని రుజువు చేయలేరు. ఒక వ్యక్తి చేతితోరాయడాన్ని ఆ వ్రాతతో పరిచయం ఉన్న వ్యక్తి ద్వారా లేదా ఒక వ్యక్తి వ్రాస్తున్నట్లు చూసిన

వ్యక్తి లేదా చేతి రాత నిపుణుడి సాక్ష్యం ద్వారా నిరూపించవచ్చు. నేరారోపణ కోసం చేతి రాత నిపుణుల అభిప్రాయం మాత్రమే ఆధారం కాదు. పిటిషనర్ యొక్క నేరం లో భాగస్వామ్యాన్ని రుజువు చేయడానికి ప్రస్తుత కేసులో చేతి రాత నిపుణుడిని సంప్రదించలేదు. కేవలం చేతితో వ్రాసే నిపుణుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవడం వల్ల ఎలాంటి ఫలితం ఉండదు మరియు ప్రాసిక్యూషన్ రుజువు చెయ్యాలి అనే అభిప్రాయాలను చెప్పలేము.

14. Ex.P19 ఇచ్చిన అభిప్రాయం మేరకు చేతి రాత నిపుణుడిని నిందితుడు విచారించే అవకాశం లేదు. చేతి రాత నిపుణుడిని విచారించకపోవడం ప్రాసిక్యూషన్ కేసుకు బల హీనమైనది. దిగువన ఉన్న రెండు కోర్టులు, Ex.P19పై ఆధారపడటం మరియు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 120- B r/w సెక్షన్ 468, 471, 420 ప్రకారం నేరానికి పిటిషనర్‌ను దోషిగా నిర్ధారించడంలో పొరపాటు చేశాయి.

15. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ కింద 120- B r/w సెక్షన్ 468 , 471, 420 సెక్షన్లకు అనుగుణంగా ఛార్జ్ రూపొందించడంలో మొదటగా మేజిస్ట్రేట్ తప్పు చేశారు . కేసు యొక్క వాస్తవాలలో ఒక శిక్షా నిబంధన ఎలా వర్తిస్తుందో తెలియజేస్తూ మరియు నిందితుడిపై అన్ని శిక్షా నిబంధన లతో ఛార్జ్ రూపొందించి ప్రత్యేకంగా పేర్కొన్నడం మెజిస్ట్రేట్ విధి.

16. పైన పేర్కొన్న కారణాల వల్ల , రివిజన్ పిటిషనర్ ఆమోదించబడింది మరియు దిగువ కోర్టుల తీర్పులు రద్దు చేయబడ్డాయి.

17. దాని ప్రకారం , క్రిమినల్ రివిజన్ కేసు అనుమతించబడింది మరియు పిటిషనర్/ A2పై IIIవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఆసిఫాబాద్ Crl.A.No.37ఆఫ్ 2019లో తేదీ 10.02.2022 నమోదు చేయబడిన నేరం దీని ద్వార రద్దు చేయబడింది.

ఇతర దరఖాస్తులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే, ముగించబడ్డాయి.